

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,20 సెప్టెంబర్ 2025

8 పేజీలు

## వాహన మిత్రలెందరో?

- నేడు దరఖాస్తుకు తుది గడువు
- ఏలూరు, పశ్చిమ జిల్లాల్లో 55వేల మందికి పైగా లబ్ధి
- సచివాలయాలలో పరిశీలన - 24న తుది జాబితా



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఒకవైపు ఆర్టీసీ బస్సులలో మహిళలుకు ఉచిత ప్రయాణం. ఇంకో వైపు నెలవారీ కిస్తీ కట్టలేక ఆటో,టాక్సీ వాలాల ఇబ్బందులు. మద్యే మార్గంగా గతంలో మాదిరిగా ఏడాది కోసారి ఇలాంటి అర్హులు అయిన వారందరికీ ఆర్థిక సాయం చేయాలని ఇప్పటికేకూటమిప్రభుత్వం నిర్ణయించింది. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల వ్యాప్తంగా శనివారం వరకు దరఖాస్తు లు స్వీకరించనున్నారు. ఇప్పటికే వాహన మిత్ర పేరిట అర్హులైన వారందరికీ సాయం చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయంల్లో శుక్రవారం వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అయితే దరఖాస్తు చేసేందుకు సమయం తక్కువగా ఉందని అభిప్రాయం వెలువడటంతో ఈ గడువుని శనివారం వరకు ఒక్క రోజు పొడిగించారు.

**- కూటమి ఉత్సహం -** ఇప్పటికే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగులుఅనేకమందిఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. దీనికి తోడు అనేక మంది ఫైనాన్స్‌లో ఆటో,టాక్సీ,క్యాబ్‌లు కొని మరీ ప్రతినెల కిస్తీలు కడుతూ ఇబ్బందులు పడుతున్నారు. ఓకో నెల ఆటో, టాక్సీ ఖర్చు లకే రోజువారీ వచ్చే ఆదాయం సరి పోతుంది.దీనికి తోడు ఆర్టీసీ బస్సుల్లో మహిళలుకు ఉచిత ప్రయాణ సౌకర్యం అమలులోకి వచ్చిన తరువాత ఆటోవాలాల పరిస్థితి అత్యంత దారుణం మారింది.దీనితో స్థానిక ఏ మ్మెల్యే, ప్రజా ప్రతినిధులుకు తమ గోడు వినిపించారు. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలిని ఒత్తిడి చేసారు. దీనితో కూటమిప్రభుత్వం స్పందించిడం, వాహన మిత్రపేరిట ప్రతిఏటాఒక్కొక్కరికి రూ.15వేల ఆర్థికసాయం అందించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయ్యించడమే కాకుండా అక్టోబర్ 1 నుంచే ఆర్థిక సాయం

- తరువాయి 2లో..

## ఆకస్మిక తనిఖీలు చేస్తా - నిర్లక్ష్యం కనపడితే వెంటనే చర్యలు

- వసతి గృహంలో పరిశుభ్రత, భోజన నాణ్యత, టాయిలెట్లు పరిశీలించిన కలెక్టర్





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక అమీనాపేటలో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహాలను గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి, వసతి గృహాలలో విద్యార్థినీలకు కల్పిస్తున్న సౌకర్యాలు,బోధన, వసతి గృహాల పరిసరాలలో పరిశుభ్రత, టాయిలెట్లను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వసతి గృహాలలో ఉండే విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటిని మరిపించే విధంగా వసతిసౌకర్యాలు ఉండేలాచర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల ఆవరణలో చెట్లు ఉండి మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉందని, వైరల్ జ్వరాలు వ్యాపించే ప్రస్తుత సీజన్‌లో దోమలు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వసతి గృహాల ఆవరణ, పరిసరాలలో ఫాగింగ్ చేయించాలన్నారు. విద్యార్థినులు నిద్రించే ప్రదేశాలలో దోమలు లేకుండా కిటికీలకు తెరలు ఏర్పాటుచేయాలన్నారు. వంట చేసే ప్రాంతాలను పరిశీలించి, ఎటువంటి అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. స్టడీ అవర్స్‌లో బోధనా సిబ్బంది

- తరువాయి 2లో..

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వైసిపి నిరసన





**ఏలూరు,మేజర్‌న్యూస్:** గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ఎదుట మాజీ ముఖ్యమంత్రి,వైసిపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ శుక్రవారం విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో 'చలో మెడికల్ కాలేజ్'పేరుతో శాంతియుతంగా వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా పోలీసులు వైసిపి నేతలను అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతవరణం నెలకొంది. కాగా ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ జిల్లాపార్టీ అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంటు ఇన్చార్జి కారుమూరు సునీల్ కుమార్, పీఏసీ మెంబర్ ,ఉంగుటూరు నియోజకవర్గ ఇన్చార్జి పుప్పాల వాసుబాబు,పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి తెల్లంబాలరాజు,చింతలపూడి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జికంభం విజయరాజు,ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్, జిల్లా విద్యార్థి, యువజన విభాగాలు, జిల్లాలోని అన్ని విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు స్టేట్,

- తరువాయి 2లో..

## గంజాయి,ఇతర మత్తు పదార్థాలు వినియోగంపై చర్యలు



- మద్యం షాపులు,పర్మిట్ రూమ్‌ల వద్ద నూరు శాతం ప్లాస్టిక్ నిషేధించాలి
- ఎక్సైజ్ శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం

**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో ఎక్సైజ్‌శాఖ ప్రగతిపై ఎక్సైజ్ సర్కిల్స్ వారీగా సంబంధిత అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్షించారు. నిర్దేశించిన లక్ష్యసాధనకు కృషి చేయాలని,మద్యం డిపోల నుండి ప్రతి లిక్కర్ షాపుకుమద్యంసరఫరా, అమ్మకాలను వివరాలను పరిశీలించాలన్నారు .లిక్కర్‌షాపు యజమానుల ఆర్డర్ ప్రకారం డిపోల నుండి మద్యం సకాలంలో సరఫరా అవుతుంది లేనిది పర్యవేక్షించాలన్నారు. మద్యం షాపుల వద్ద సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వినియోగాన్ని,వాటర్ ప్యాకెట్లను నూరు శాతం నిషేధించాలన్నారు. భీమవరం పట్టణ సుందరీకరణలో భాగంగా వివిధ అభివృద్ధి, నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయని, భీమవరాన్ని ఒక డిగ్నిఫైడ్ పట్టణంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నమన్నారు. పట్టణంలో ఎక్కడా కూడా అనధికార ప్రదేశాలలో లిక్కర్ వినియోగం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా గంజాయి, తదితర మత్తు పదార్థాలు వినియోగం ఉండకూడదని, దీనిపైప్రత్యేకనిఘాపెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికె జిల్లాను సారారహిత

- తరువాయి 2లో..






## దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరు దస్తావేజు లేఖర్లు సంఘం ఆధ్వర్యంలో జిల్లా రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఎదురుగా పెన్ డౌన్ కార్యక్రమం చేసి ,నిరసన తెలిపారు.ఈకార్యక్రమంలో తమ ప్రధాన సమస్యలుగా దస్తావేజు రిజిష్టీ చేసినప్పుడు కక్షిదారుల పేర్లు నమోదుకు పి.డి.ఇ పబ్లిక్ డేటా ఎంట్రీ చేసినప్పుడు ఒ.టి.పి ఒన్‌టైమ్ పాస్వార్డు అడగడం వలన దానికి కక్షిదారులు ఇబ్బంది పడుతున్నారని,ప్రభుత్వం ఎవరికీ ఆధార్ కార్డు నెంబర్లు గానీ, ఒ.టి.పిలు గానీ చెప్పవద్దని

- తరువాయి 2లో..

# ఆర్విక్స్ లాబొరేటరీస్ ప్రాంగణ ఎంపికల్లో 14 మంది ఎంపిక

**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** స్థానిక బిఆర్ఆర్ ,జికేఆర్ చాంబర్స్ డిగ్రీ , పీజీ కళాశాలలో శుక్రవారం ఆర్విక్స్ లాబొరేటరీ హెచ్ఆర్ భరత్ చే నిర్వహించ బడిన ప్రాంగణ ఎంపికలలో 14మంది అభ్యర్థులు ఎంపికైనరని వారిలో ఎనిమిది మంది ఛాంబర్స్ విద్యార్థులని, కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహ రావు తెలియజేశారు ఈ ప్రాంగణం ఎంపికులకు వివిధ ప్రాంతాల నుండి 60 మంది అభ్యర్థుల హాజరైనారని వారికి మౌఖిక పరీక్షలు నిర్వహించి వారి నైపుణ్యత,కమ్యూనికేషన్స్ స్కిల్స్ వంటి వాటిని దృష్టిలో ఉంచుకుని ఎంపిక చేసారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు అన్నారు. కళాశాల సెక్రటరీ కె.వి సీతారామరాజు మాట్లాడుతూ దీక్ష, పట్టుదల,సాంకేతిక నైపుణ్యం పై పట్టు, కమ్యూనికేషన్స్ స్కిల్స్ లాంటి నైపుణ్యం గల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉన్నావని యువత నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవలసిందిగా కోరినారు. ఈ



కార్యక్రమానికి కళాశాల ట్రెజరర్ ఆర్. ప్రవీణ్ భాను అకాడమిక్ అడ్వైజర్స్ డాక్టర్ ఎబిఎస్మూర్తి,ఎన్ సీతారామరావు ప్లేస్మెంట్ అధికారులు యు.జానకి రామయ్యటి.మీనఅధ్యాపకఅధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు

# దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

**మొదటిపేజి తరువాయి**

బ్యాంక్‌లు పోలీసులు, రెవిన్యూ తెలియజేయడం వలన ఓ.టి.పి పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దస్తావేజు పి.డి.ఇ పబ్లిక్ డేటా ఎంట్రీ చేయునప్పుడు తప్పులు జరిగినప్పుడు డి.ఆర్ జిల్లా రిజిస్ట్రార్ ఉత్తర్వులతో ఎడిట్ ఇండెక్స్ చేసేవారు ఇప్పుడు ఆ ఆప్షన్ తీసివేయడం వలన ఎడిట్ ఇండెక్స్ ఆప్షన్ను పునరుద్ధరించాలని తెలియజేశారు. కక్షిదారులు అనారోగ్యమునకు గురైనప్పుడు రిజిస్ట్రీ ఆఫీసుకు వచ్చి రిజిస్ట్రీ చేయుటకు రాలేకపోయిన కారణములో దస్తావేజు రిజిస్ట్రీ చేయుటకు ప్రైయివేటు అటిడెండ్స్ ఉండేది. సబ్ రిజిస్ట్రారు కక్షిదారు ఇంటికి వచ్చి రిజిస్ట్రేషన్ చేసేవారు. ప్రైయివేటు అటిడెండ్స్ ను పున రుద్ధరించాలని తెలియజేశారు. గతంలో ఏ దస్తావేజు అయినా, ఏ ప్రాంత సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో అయినా ఒక గంటలో గ్రాంట్ తీసుకొని రిజిస్ట్రీ చేసుకునే సదుపాయం ఉండేది. దానిని ఇప్పుడు 48 గంటలకు గ్రాంట్ ఇస్తున్నారు. దాని వలన కక్షిదారులు రెండు రోజుల పాటు ఇబ్బంది పడుతున్నారని దానిని పాత విధానంలో ఒక గంటలో గ్రాంట్ ఇచ్చి కొనసాగించే విధంగా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెనుమాక సుబ్బారావు,గారపాటి వీరాస్వామి,సముద్రల నాగరాజు, సముద్రాల దుర్గారావు,ఉత్తరవల్లి శివకుమార్,కూసం నరేష్, కొండేటి లక్ష్మీనారాయణ, దాసరి సుబ్బారావు దుగ్గిరాల వెంకట సుబ్బారావు,ఉల్లింకల పాపారావు, పెంటపాటి రమేష్,వంకాయల బుజ్జి,జాగు భూపతిరాజు, పాల్గొన్నారు.

## గంజాయి,ఇతర మత్తు పదార్థాలు

# వినియోగంపై చర్యలు

**మొదటిపేజి తరువాయి**

జిల్లాగా ప్రకటించుకోవడం జరిగిందన్నా రు. జిల్లాలో సుంకం చెల్లించని మద్యం సరఫరాపై 10కేసులను నమోదు చేయడం జరిగిందని, ఆకివీడులోఒకటి,భీమవరంలో రెండు, తాడేపల్లిగూడెంలో ఒకటి, నరసాపురంలో ఒకటి, తణుకులో ఐదు నమోదు చేసిమొత్తం1,126 లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. 130 లీటర్ల స్పిరిట్ సరఫరా పై పాలకొల్లులో ఒక కేసు నమోదు చేసి 13 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ మరియు ఇన్చార్జి జిల్లా ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారి కె.వి నాగ ప్రభు కుమార్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.వి ప్రసాద్ రెడ్డి, అజయ్ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, బలరామరాజు, ఎం. శ్రీనివాసరావు, రాంబాబు, మణికంఠ రెడ్డి, స్వరాజ్యలక్ష్మి, సబ్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక సంఘంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర




**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ :** తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమీషనర్ యం. యేసుబాబు అధ్వర్యంలో యం.ఎ.డి.ఓ. మున్సిపల్ హైస్కూల్ నందు, కోడె వెంకట్రావు మున్సిపల్ హైస్కూల్ నందు హేండ్స్ వాష్ కార్యక్రమము నిర్వహించారు. విద్యార్థులకు చేతులను శుభ్ర పరచుకొను పద్ధతులపై అవగాహన కల్పించారు. తడి చెత్త,పొడి చెత్త విభజించుట,తడి చెత్తను ఎరువుగా తయారు చేయుట, ప్లాస్టిక్ నిర్మూలన, టెర్రస్ గార్డెన్ ఏర్పాటు, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ వాడకం, గుడ్డ సంచుల వాడకం విషయాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు యం.యేసుబాబు, మున్సిపల్ హెల్త్ ఆఫీసరు డాక్టర్ ఎన్.రాజు,మేనేజరు యం.రవిసుధాకర్, మున్సిపల్ ఇంజనీరు వై.వి.రమణ,అసిస్టెంట్ ఇంజనీర్లు, ఆఫీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలతో సహా అందరికీ సరైన పోషకాల ఆహారం అందించాలి



**పెనుమంట్ర,మేజర్న్యూస్ :** పిల్లలతో సహా అందరికీ సరైన పోషకాలు కలిగిన ఆహారం అందించాలని ఐసిడిఎస్ పెనుమంట్ర ప్రాజెక్ట్ అధికారిఅంగరకృష్ణ కుమారి అన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విలేజ్ హెల్త్అండ్ న్యూట్రిషన్డే నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భవతులు, బాలింతలకు టి.హెచ్.ఆర్ పంపిణీ చేశారు. పోషకాహార మాసోత్సవాలకార్యక్రమంలో భాగంగా అనుబంధ పోషకాహార వంటలు తల్లులతో తయారు చేయించి ప్రదర్శనలు నిర్వహించి, పిల్లలకు ఏవిధంగా తినిపించాలి అనేది అవగాహన కల్పించి,పురుషులతో ప్రతిజ్ఞ చేయించారు. మార్టేరు,పెనుమంట్ర 5అంగన్వాడీ కేంద్రంలో జరిగినకార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతిఏ కృష ్ణకుమారితోసూపర్వైజర్ పి.వరలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు బాలింతలు, పురుషులు పాల్గొన్నారు.

# రెండో రోజుకు చేరిన వీఆర్ఏల ధర్నా



**పెనుగొండ,మేజర్న్యూస్:** విఆర్ఎల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల అధ్యక్షులు బుంగ గణేశ్వరరావు పెనుగొండ మండల వీఆర్ఏల సంఘ అధ్యక్షులు వి. పాపారావు అధ్యక్షతన రెండవ రోజు నిరసన కార్యక్రమం. ఈ సందర్భంగావారుమాట్లాడుతూఆర్ ఏల సమస్యలపై పెనుగొండ తహసిల్దార్ కార్యాలయం వద్ద రెండవ రోజుధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వీఆర్ఏల డిమాండ్లను వారు ప్రభుత్వానికి తెలియజేస్తూ మాకు న్యాయం చేయండి వీఆర్ఏల జీవితాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టారుగ్రామ రెవెన్యూ సహాయకుల డిమాండ్లు వీఆర్ఏ పేస్కేల్ అమలు చేయాలి అర్హతను బట్టి (వి.ఆర్.ఒ, అటెండర్స్, వాచమెన్ నైట్ వాచ్మెన్, డ్రైవర్ పోస్టులను మా వీఆర్ఏ లతో భర్తీ చేయాలి. నామినీ విఆర్ఏలను రెగ్యులర్ చేయాలి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు, కార్యదర్శిబి. దుర్గాప్రసాద్,మండలంలోనివీఆర్ఏలు అపాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**జంగారెడ్డిగూడెం,మేజర్న్యూస్:** 33కెవిలైన్‌లో మరమ్మత్తు లు, చెట్లు నరుకుట నిమిత్తం ఈనెల 20వ తేదీ శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పలుప్రాంతాల్లో విద్యుత్సరఫరా నిలిపివేయడం జరుగుతోందని విద్యుత్ శాఖ జంగారెడ్డిగూడెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# వాహన మిత్రలెందరో?

**మొదటిపేజి తరువాయి**

చేస్తున్నట్టు ప్రకటించారు.

**–55 వేలకు పైగానే** –ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో వాహన మిత్ర కింద 55వేలకుపైగానేలబ్ధిదారులు ఉండబోతు న్నారు. ఇప్పటికే ఈ రెండు జిల్లాల్లో గత జగన్ హయాంలో వాహన మిత్ర కింద ఆర్థిక సాయం పొందిన అనేక మందికి ఈసారి కూడా ఏడాదికి అప్పట్లో 10 వేలు పొందగా,ఇప్పుడు ఆ సాయాన్ని 15 వేలుకు పెంచనున్నారు. ఇప్పటికే దీనికి సంభందించిన ప్రక్రియ ఆరంభం అయింది. గ్రామ, వార్డు సచివాలయంలలో దరఖాస్తుల స్వీకరణ జరుగు తోంది. ఒక్క ఏలూరు జిల్లాలో సుమారు 27 నుంచి 30 వేలు,అలాగే పశ్చిమ గోదావరిలో 28వేలవరకు వాహన మిత్ర పరిధిలోకి రావచ్చునని అంచనా. ఇంతకుముందే జాబితాలో ఉన్నవారి పేర్లు, వివరాలు సచివాలయంల్లో ఆటోమెటిక్ గా పరిశీలనలోకి వస్తాయి. కొత్తగా వచ్చిన దరఖాస్తు లను వడపోసి ముందస్తు నిర్ణయం ప్రకారం ఈనెల 24 నాటికీ తుది జాబితా ప్రకటిస్తారు.

**– స్వంత ఆటో,క్యాబ్ తోపాటు డ్రైవింగ్ లైసెన్సు ఉండాలి –**

ఆటో,టాక్సీ,క్యాబ్ నడుపుతున్న వారంతా వాహన మిత్ర కింద దరఖాస్తు చేయటానికి శనివారం తుది గడువు. దరఖాస్తు దారులు విధిగా రేషన్ కార్డు,ఆధార్ కలిగి ఉండటమే కాకుండ,ఒరిజినల్ ఆర్.సి డ్రైవింగ్ లైసెన్సుతో పాటు స్వంత ఆటో,క్యాబ్ కలిగి ఉండాలి. బ్యాంకు ఖాతా,ఆదాయ ధ్రువీకరణ కూడా సమర్పించాలి.

# ఆకస్మిక తనిఖీలు చేస్తా -

## నిర్లక్ష్యం కనపడితే వెంటనే చర్యలు

**మొదటిపేజి తరువాయి**

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేసి,ఉతీర్ణతాశాతం పెంచేలా చూడాలన్నారు. వసతి గృహాలలో విద్యార్థులకు మినరల్ వాటర్ అందించాలని,టాయిలెట్లు పూర్తిపరిశుభ్రతతో ఉండాలన్నారు. మరమ్మత్తులకు గురైతే వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. వంటగదిలోఆహారపదార్థాలు తయారీ,రుచిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులకు గుడ్టచ్,బాడ్టచ్‌లు గురించి తెలియ జేయాలన్నారు. తాను ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను తరచూ ఆకస్మిక తనిఖీలుచేస్తానని, ఎక్కడైనా సిబ్బంది నిర్లక్ష్యం కనపడితే వెంటనే చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంటసాంఘికసంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ వై.విశ్వమోహన్‌రెడ్డి,జిల్లావెనుకబడినతరగతుల సంక్షేమ శాఖాధికారిఆర్.నాగరాణి,వసతిగృహసిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వైసిపి నిరసన

**మొదటిపేజి తరువాయి**

జిల్లా మండల కమిటీ సభ్యులు,మండల అధ్యక్షులు విద్యార్థులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. ఈసందర్భంగాజిల్లాపార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు (డిఎన్ఆర్) మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాలోనూ అత్యాధునిక వైద్యం అందించే లక్ష్యంతో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి ముందడుగు వేశారని, వారి హయాంలో 7కాలేజీలను పూర్తి చేసి 5కాలేజీలలో అడ్మిషన్లను ప్రారంభించారని అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెడికల్ కాలేజీలు సేఫ్‌లెవెల్‌క్లోజర్ కమిటీని ఏర్పాటు చేసి,ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. ఏలూరు నియోజకవర్గ ఇంచార్జీ మామిళ్ళపల్లి జయప్రకాష్(జెపి) మాట్లాడుతూ దేశంలోనే మెడికల్ కాలేజీల్లో ఎక్కడా పిపిపి విధానం లేదని,ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం ద్వారా పేద,మధ్య తరగతి ప్రజలు విద్యార్థులు నష్టపోతారనిఅన్నారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నుకపెయ్యి సుధీర్ బాబు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నేరుసు చిరంజీవి,జిల్లా అధికార ప్రతినిధి జాన్ గురునాథ్, దాసరి రమేష్ , రాష్ట్ర మహిళా సెల్ ప్రధాన కార్యదర్శి తుమరాడ స్రవంతి,నగర మహిళా అధ్యక్షురాలు జిజ్జువరపు విజయ నిర్మల,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చిలకపాటి డింపుల్ జాబ్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనుపనూరి జగదీష్,నగర క్రిస్టియన్స్ అధ్యక్షులు జేవియర్ మాస్టర్,బుద్దాలరాము,జక్కుల బెనర్జీ,తదితరులు పాల్గొన్నారు.

# సమాచార చట్టంపై అవగాహన ర్యాలీ




**నూజివీడు,మేజర్ న్యూస్:** సమాచార చట్టం ప్రతి పౌరుడి హక్కు అని ప్రభుత్వ సంస్థలలోఉన్న అన్ని శాఖలతోపాటు సహకార శాఖ నందు కూడాసమాచార హక్కు చట్టం ఆవశ్యకతను, వాటి ప్రాముఖ్యతను ప్రజలకు, రైతులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నూజివీడు విభాగ సహకార అధికారి మరిదు రవికుమార్ తెలిపారు. రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ డాక్టర్ చావలి సునీల్ ఆదేశాల మేరకు అవగాహన సదస్సు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు నూజివీడు విభాగ సహకార శాఖ అధికారి మరీదు రవికుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక సహకార శాఖ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పనితీరులో పారదర్శకత తెలుసుకుంటానికి సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లా పనిచేస్తుందని ఆయనతెలిపారు. నూజివీడు డివిజన్ పరిధిలో గల 52 సహకార సంఘాలలో సమాచార హక్కు చట్టం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రతి సహకారసంఘ సీ.ఈ.ఓ. ఉద్యోగులు అవగాహన సదస్సులు ర్యాలీలు నిర్వహించాలని ఆయన కోరారు.

నూజివీడు సహకార శాఖ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సు అనంతరం పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ వరకు సహకార శాఖ, సొసైటీ ఉద్యోగులతో పట్టణంలోని ప్రధాన రహదారిలగుండా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రర్ వి.పద్మశ్రీ,పోలగాని సాల్మన్ రాజ్, శ్రీధర్ బాబు,ప్రసాద్,రాణి నూజివీడు మండల పరిధిలో గల సహకారసంఘ సీఈవోలు నీలం నాగేశ్వరరావు,శ్రీనివాసరావు,జల్లు చలపతిరావు,దిగవల్లి శేఖర్ ,ఉద్యోగులు పాల్గొన్నారు.

## పన్నుల బకాయిలు చెల్లించాలి : కమిషనర్ అంజయ్య



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పట్టణ పరిధిలో మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దులకు తీసుకుని సకాలంలో అద్ది చెల్లించని వారు వెంటనే చెల్లించాలని లేనియెడల షాపులకు తాళాలు వేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య తెలిపారు. అలాగే ఇంటి పన్నులు, కుళాయి చార్జీలు వసూళ్లలో భాగంగా బకాయి గల కుళాయిలుతొలగించు ప్రక్రియ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం స్థానిక 9వ వార్డు నందలి బకాయి గల ఆస్తి కుళాయి తొలగించ డమైనదని తెలిపారు. ఇందు మూలంగా ఆస్తి పన్ను చెల్లింపు దారులు వారు చెలించవలసిన ఇంటి కుళాయి చార్జీలు వెంటనే స్థానిక వార్డు సచివాలయ కేంద్రములు లేక మున్సిపల్ కార్యాలయంలో చెల్లించి రసీదు పొందవలసింది గా ఆయన కోరారు.

## పిల్లల పోషణ పై అంగన్వాడీ కేంద్రంలో ప్రతిజ్ఞ



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని వేముల దీవి గ్రామం కాపుల కొడప అంగన్వాడీ కేంద్రంలో పిల్లల పోషణ పై తల్లిదండ్రులు ప్రతిజ్ఞ చేశారు. మొగల్తూరు ఐసిడిఎస్ సీడీపీఓ ఊర్మిళ ఆధ్వర్యంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఊర్మిల మాట్లాడుతూ సమతుల ఆహారంతోనే ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమని, తీసుకునే ఆహారంలో ఆయిల్, షుగర్, సాల్ట్ చాలా తక్కువగా వాడి ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. పిల్లలకు ఆహారం అందించడంలో తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలని ఆమె సూచించారు. సూపర్వైజర్ సి హెచ్ దుర్గా భవాని తదితరులు అవగాహనా కల్పించారు.

## తక్కువ పెట్టుబడితో వ్యవసాయంతో ఎక్కువ లాభాలు

**- పొలంబడిలో రైతులకు సూచనలు చేస్తోన్న ముత్యాలరావు**



**కామవరపుకోట,మేజర్ న్యూస్** వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు సాధించాలని మండల వ్యవసాయాధికారి ముత్యాలరావు తెలిపారు. శుక్రవారం మండలంలోని రావికంపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ప్రస్తుతం రైతులు వరి సాగు వ్యవసాయంలో అధికంగా పురుగుమందులు వినియోగిస్తున్నారని.. దీంతో పెట్టుబడి ఎక్కువ అవుతోందని ఆయన తెలిపారు. వ్యవసాయంలో ఖర్చును తగ్గించుకుంటే నికర ఆదాయం పెరుగుతుందని, రైతులు ముఖ్యంగా పురుగుమందులు ఎరువులు వినియోగంలో మోతాదు మేరకు, అవసరం మేరకు మాత్రమే వినియోగించుకోవాలన్నారు. వరి వ్యవసాయంలో మిత్ర పురుగులను సంరక్షించుకోవడం ద్వారా పురుగు మందుల ఖర్చును తగ్గించుకోవచ్చని ప్రయోగాత్మకంగా రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణపై రైల్వే స్టేషన్‌లో ప్రత్యేక తనిఖీలు





**ఏలూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా దిశా నిర్దేశంలో ఈగల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ ఉత్తర్వులపై ఆపరేషన్ విజయంలో భాగంగా గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేక కార్యచరణలో ఏలూరు రైల్వే స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఒరిస్సా ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లి ప్రతి రైలులో జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు ఆధ్వర్యంలో పోలీసులు,ఈగల్ డిపార్ట్మెంట్, ఆర్.పి.ఎఫ్,జి.ఆర్.పి పోలీస్‌లు సంయుక్తంగా కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈగల్ టీం ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలో ఒరిస్సా వైపు నుంచి వస్తున్న రైళ్లలో ప్రత్యేక తనిఖీలను జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించారు. ఈ తనిఖీలను ఈగల్ టీం ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 22 నుండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ఆలయ నిర్మాణ కర్త బవిరిశెట్టి మురళి కృష్ణ పద్మ కుమారి దంపతుల ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రులు ఈ నెల 22వ తేదీ సోమవారం నుండి అక్టోబర్ 2 గురువారం వరకు ప్రతిరోజు ఉదయం 7 గంటలకు అమ్మవారి సన్నిధిలో 11 రోజులు రోజుకి ఐదుగురు పుణ్య దంపతుల చే పూజలు నిర్వహించబడును. శుక్రవారం సందర్భంగా శాస్త్రత్వంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ ఆదిత్య మిశ్రా బ్రహ్మత్వంలో విగ్నేశ్వర పూజ అమ్మవారి ఉత్సవ విగ్రహానికి లఘున్యాస పూర్వకంగా పంచామృత ఏకవార రుద్రాభిషేకాలు జరిగాయి. సాయంత్రం అమ్మవారి మూలవిరాట్ కి భక్తిశ్రద్ధలతో 27 రకాల హారతులు నక్షత్ర కుంభ సూర్య చంద్ర గజ వృషభ సింహ హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చోడవరపు రంగా బ్రహ్మం లావా ధర్మరాజు లావరాజు అరుణ్ కిషోర్ లక్ష్మీ రాజు దంపతులు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయల సమస్యలపై మ్రోగిన రణభేరి




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** ఉద్యోగ ,ఉపాధ్యాయ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్ల నిరసన తెలియజేస్తూ యుటిఎఫ్ మోగించిన రణభేరి కార్యక్రమం శుక్రవారం జంగారెడ్డిగూడెం పట్టణంలోకి ప్రవేశించింది. స్థానిక బాయ్స్ హై స్కూల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా నాయకులు ఎం.వి శ్యాంబాబు,ముస్తఫా ఆలీ,రవి కుమార్,తదితరులు ప్రసంగించారు. ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ మాట్లాడుతూ యుటిఎఫ్ చేకూర్చిన ఈ పోరాటం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం యూటీఎఫ్ భవనంలో జరిగే నిరసన సదస్సులో రాష్ట్ర కార్యదర్శి అరుణకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించటం లేదని విమర్శించారు. రాష్ట్ర కార్యదర్శి జ్యోతి బాసు,సుభాషిని తదితరులు ప్రసంగించారు.

# గ్రామ కమిటీల నియామకం ద్వారా వైసిపి మరింత అభివృద్ధి

**- ఎంపీపీ మైలా బత్తుల సోనీ**



**నర్సాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** వైయస్సార్ పార్టీ గ్రామ కమిటీల నియామకం ద్వారా మరింత అభివృద్ధి కావాలని, పార్టీలో చురుగ్గా పనిచేసే వారికి, యువతకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు ఎంపీపీ మైలా బత్తుల సోనీ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని సీతారాంపురం నార్త్ పంచాయతీలో వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు ఆదేశాల మేరకు నూతన కమిటీ నియామకం జరిగింది. ఈ కార్యక్రమానికి వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ సోనీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర పాలక మండల్ సభ్యులు పిడి రాజు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న వారిని కూడా పరిగణలోకి తీసుకుని కమిటీలను నియామకం జరుగుతున్నట్లు తెలిపారు. యువత ఎక్కువమంది కూటమి ప్రభుత్వ విధానాలపై విసిగిపోయి వైసీపీ పార్టీ పట్ల ఆకర్షితులవుతున్నారని ఉంగరాల రమేష్ నాయుడు అన్నారు. యువజన, ఇతర అనుబంధ కమిటీలను ఈ సందర్భంగా నియమించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు చిన మిల్లి చంద్రశేఖర్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ దొంగ మోహనరావు, పులపర్తి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి





**– ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి**

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్), యాక్సిస్ బ్యాంక్ తాడేపల్లిగూడెం శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ప్రాంగణంలోని రవీంద్ర కళా భారతి ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ, స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్, సఫాయి మిత్ర సురక్ష సివిర్ కార్యక్రమాల్లోబాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఆరోగ్యం ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. మ్యాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ఇంపీరియల్ ఆసుపత్రి (భీమవరం) విజయశ్రీ (తాడేపల్లిగూడెం) ఆసుపత్రులకు చెందిన డాక్టర్లు శ్రావణి, దివ్య, నాగరాజు, రాహుల్, మారిశెట్టి కృష్ణతేజ, మారిశెట్టి నాగ ప్రవల్లిక బీపీ, షుగర్, ఈసిజి, జనరల్, దంత, కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 220 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ డాక్టర్ కె. హిమబిందు, అసోసియేట్ డీన్ డాక్టర్ శ్రీనివాసన్, యాక్సిస్ బ్యాంక్ తాడేపల్లిగూడెం శాఖ మేనేజర్ హేమంత్ కుమార్, సంతోష్ కుమార్, సురేష్, ప్రసాద్, ప్రవీణ్, శేఖర్, మార్కెటింగ్ డిప్యూటీ మేనేజర్ శ్రీహరి ,సాస్ అసిస్టెంట్లు సంధ్యారాణి, సాయిరామ్ పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లాలో పర్యటించిన మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పెద్దిరాజు



**కలిదిండి / నర్సాపురం,మేజర్ న్యూస్:** కలిదిండి మండలం చిన్న తాడినాడ, పల్లెపాలెం మత్స్యకార గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లుపెద్దిరాజు శుక్రవారం పర్యటించారు. మత్స్యకార నాయకులతో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మత్స్యకార కమ్యూనిటీ హాల్ కావాలని వలలు, మోటర్ సైకిల్స్, చెరువులలో వేటాడే వలలు కావాలని మత్స్యకారులు వివరించి వినతిపత్రం అందించారు. వారి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించి ఆదరణ పథకం ద్వారా మత్స్యకారులను ఆర్థికంగా ఆదుకుంటామని కొల్లు పెద్దిరాజు అన్నారు. మత్స్యకారుల పిల్లలకు విద్య వైద్యం అన్ని రంగాలలో ఆర్థికంగా ఆదుకునే ఆలోచన కూటమిప్రభుత్వం చేస్తుందని తద్వారా మత్స్యకారులు ఆర్థికంగా స్థిరపడే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సొర్రా రాజు, సంఘాని రామకృష్ణ,మోకా వెంకటేశ్వర్లు,కొల్లాటి శ్రీను, కొల్లాటి వెంకటేశ్వర రావు, సింగమల్లి శ్రీను,నటికుదురు వెంకటేశ్వరరావు, కొల్లాటి పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడును ఎన్టీఆర్ జిల్లాలో కలపాలి

**– సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలి**




**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో కలపాలంటూ నూజివీడు పట్టణంలోని కోర్టు భవనం వద్ద న్యాయవాదులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. కోర్టు భవన్ నుండి బైక్ ర్యాలీగా బయలుదేరిన న్యాయవాదులను ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ వద్ద పోలీసులు నిలిపివేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ ఎన్నికల ముందు నేటి పాలకులు ఇచ్చిన హామీ మేరకు నూజివీడు నియోజకవర్గాన్ని ఎన్టీఆర్ జిల్లాలో అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రచారంలో నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నూజివీడు నియోజకవర్గ ప్రజల సాక్షిగా నూజివీడును జిల్లాల పునర్విభజనలో కృష్ణా జిల్లాలో కలుపుతానని హామీ ఇచ్చారని ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూజివీడు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మన్నం రమేష్,ప్రతినిధులు మడుపల్లి మధు రవి శంకర్, ఇందుపల్లి సత్య ప్రకాష్ తదితరులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలి

**– రాజ్ ట్రస్ట్ చే 50 మందికి కుట్టు మిషన్ల పంపిణీ**



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని అప్పుడే నేటి సమాజంలో మార్పులు వస్తాయని ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి త్రినాథ వెంకట నరసింహారావు (బాబులు) అన్నారు. భీమవరం పట్టణానికి చెందిన రాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని యర్రంశెట్టివారి పాలెం చవ్వాకుల వారి మెరకలో గ్రామ ప్రముఖుడు పిట్టా రామారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తమ గ్రామంలోని పేద మహిళలకు 3 నెలల పాటు టైలరింగ్ శిక్షణను ఇప్పించి అనంతరం శిక్షణ పొందిన 50 మంది మహిళలకు లక్షలాది రూపాయలు విలువైన కుట్టుమిషన్లను అందించడం అభినందనీయమ న్నారు. ట్రస్ట్ సేవలు భవిష్యత్తులోనూ తమ గ్రామంలో మరిన్ని చేయాలని ఆయన ఆకాంక్షించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు గంటా రాజ్ కుమార్, దళిత సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందర్ కుమార్ లు మాట్లాడుతూ పేద, ఆర్థికంగా వెనుకబడిన మహిళల అభ్యున్నతికి తమ ట్రస్టు కట్టుబడి పని చేస్తుందన్నారు. ఇప్పటికే తమ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా రాష్ట్రాలలోని పేద మహిళలకు టైలరింగ్ శిక్షణను ఇప్పించి అనంతరం 2వేల మందికి కుట్టు మిషన్లను అందించా మన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇంజేటి జాన్ కెనడి, ఎస్సీ సెల్ నాయకులు కాకిలేటి ఆనంద్ కుమార్, పాస్టర్లు రూబేన్, రాజశేఖర్, సువర్ణ రాజు, మురాల సోమయ్య, ఆకన లక్ష్మణ్, పి ట్ట అబ్బులు, కళ్యాణి, మాజీ ఎంపిటిసి అలివేలమ్మ, కాటన్ చంటి, పిట్టా చిట్టిబాబు, పాలపర్తి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సమస్యల పరిష్కారానికి కృషి

**– జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ వెల్లడి**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రతి నెల 3వ శుక్రవారం నిర్వహించే సిబ్బంది సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బంది సంక్షేమంపై జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ శుక్రవారం సమీక్షించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న శాఖాపరమైన సమస్యల పరిష్కారం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం.ఈ సమావేశానికి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు,విభాగాలు,ఏ.ఆర్.సిబ్బంది,హెూంగార్డులలో విధులు నిర్వర్తిస్తున్న 30 మంది పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. సిబ్బంది సమస్యలను ఎస్పీకి తెలియజేశారు. జిల్లా ఎస్పీ సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని సిబ్బందికి భరోసా కల్పించారు.పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులకు ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం సిబ్బంది,హాజరయ్యారు.

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నాగరాణి



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం పీపీ రోడ్డులోని ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్స్‌లో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం తనిఖీ చేశారు. గోడౌన్‌కు వేసిన సీళ్లను ఈవీఎంల రక్షణ, భద్రత కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం పర్య వేక్షణ రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో ప్రతి మూడు నెలలకి ఒకసారి ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను పంపడం జరుగుతుందని తెలిపారు. ఈవీఎం గోడౌను వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ సందర్భ ంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ బి.శ్రీని వాసరావు, కలెక్టరేట్ ఏవో ఎన్.వెంకటేశ్వర్లు,ఎలక్షన్ సెక్షన్ ఇంచార్జి సూపరింటెండెంట్ మాల్రాపు సన్యాసిరావు, జనసేన పార్టీ తరపున బి.జయ శివ, కాంగ్రెస్ పార్టీ తరపున టి. వంశీ శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి: తహసిల్దార్‌కు వీఆర్ఏల వినతి



**నరసాపురం,మేజర్ న్యూస్ :** గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురు,శుక్రవారా లలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్ర మంలో సంఘం డివిజన్ అధ్యక్షుడు మోటూరి మోషే, నరసా పురం మండల అధ్యక్ష, కార్యదర్శులు రాపాక వరప్రసాద్, కొండపల్లి వంశీ ఉపాధ్యక్షుడు ఎల్ల రామకృష్ణ, కోశాధికారి నీలం నాగ సుబ్బలక్ష్మి, వీఆర్ఏలు రత్నాల వెంకట్రావు, గుండు బోయిన పని, పి తులసి, రాఘవులు, మార్కోపోలో, నాగేంద్ర కుమార్, వెంకటలక్ష్మి, నాగలక్ష్మి, నరేంద్ర, వరదరాజులు, భాను, ఉష తదితరులు పాల్గొన్నారు.

# హెచ్చరిక బోర్డులు తొలగిస్తే కేసులు నమోదు

**– ఇరిగేషన్ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు : డిఈ శిరీష హెచ్చరిక**



**కైకలూరు, మేజర్ న్యూస్,** స్థానిక మండలంలోని ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది. రాజకీయ ముసుగులో ఏ పార్టీ అధికారంలో ఉన్న ఆ పార్టీ లోనికి మారుతూ భూదందాకు పాల్పడుతున్నారు. అధికార కూటమి నాయకులమని చెప్పుకుంటూ కోట్లాది రూపాయలు విలువ చేసే ఇరిగేషన్ భూమిని కబ్జా చేశారు. కైకలూరు,కోరుకొల్లు రహదారి ప్రక్కనే రైల్వే గేటు దగ్గరలో రోడ్డుకు ఒకవైపు ప్రభుత్వ భూమి మధ్యలో పంట బోధి ఆ పక్కనే ఉన్న భూమిని కొనుగోలు చేశారు. ఈ విషయం తెలుసు కున్న ఇరిగేషన్ అధికారిణి శిరీష తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ ఉన్న పరిస్థితులను పరిశీలించి ఎంత భూమి కబ్జాకు గురైంది వాటి హద్దులను పరిశీలించారు.

ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ ఇరిగేషన్, రెవిన్యూ,పంచాయితీ శాఖల సమన్వయంతో కాంక్రీట్ దిమ్మలతో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని మరొకసారి ఇలాంటి సంఘటన పునరావృతం అయితే వారిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాగా సంబంధిత ఇరిగేషన్ అధికారులు స్పందించి ఆ భూమిని స్వాధీనం చేసుకుని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన కొద్దిసేపటికి అక్రమార్కులు బరితెగించి బోర్డులు తొలగించారు. ఒక ప్రక్క ఎమ్మెల్యే అక్రమాలు,అన్యాయాలు చేస్తే సహించేది లేదని, కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని బహిరంగ సభ వేదికలపై చెపుతున్నా వినకుండా భూ దందాకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# కాపు సంక్షేమ సేనకు మాజీ ఎంపీ చేగొండి రాజీనామా

**– త్వరలో అన్ని కులాల కోసం రాష్ట్రీయ జన సంక్షేమ శాఖ ఏర్పాటు**



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** కాపు సంక్షేమ సేనకు మాజీ ఎంపీ చేగొండి హరరామ జోగయ్య రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఆయన స్వగృహంలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కేవలం కాపులతోనే ఉద్యమిస్తు పయనించడం వల్ల ఉపయోగం లేదని తెలుసుకున్నామని అందుకే రాష్ట్రీయ జన సంక్షేమ శాఖ అనే కొత్త సంస్థ అన్నీ కులాలతో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సంస్థ ఏ కులాలకు వ్యతిరేకం కాదని అన్ని కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేసేందుకు కొత్త సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా కృషి చేస్తుందని చెప్పారు. కాపు సంక్షేమ శాఖ వలన పవన్ కళ్యాణ్‌కు కూడా కాపు ముద్ర పడిందని ఇది మంచి పరిణామం కాదని తాము తెలుసుకుందామని అందుకే భవిష్యత్తులో ఇటువంటి పునాది పడకుండా అన్ని కులాల లో అధికంగా వెనుకబడిన వారికి సహాయం కా య్ పోరాడుతామని చెప్పారు. ప్రతి పార్టీ తమ ప్రభుత్వం స్థాపించే ముందు ఎన్నికల్లో వీధి వాగ్దానాలతో పార్టీ మేనిఫెస్టో నటిస్తూ ఉందని అయితే ఎన్నికలయ్యాక దానిని మర్చిపోతుందని రేపటి ఆకాంక్షలు సాకారం చేసే విధంగా తమ సేన కృషి చేస్తుందని జాబ్ చెప్పారు.

కొత్త కమిటీలో గౌరవ సలహాదారిగా అంగర రామ్మోహన్ కోశాధికారిగా భవనం నరసయ్య సభ్యులుగా పలువురు ఉద్యోగులు ఉన్నారు. ప్రస్తుతం 20 మందితో పాలకొల్లులో సంస్థ ఏర్పాటు అయినట్లు త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా దీనిని విస్తరిస్తున్నట్లు ప్రకటించారు. మీడియా సమావేశంలో సంస్థ ఉపాధ్యక్షులు డా కెవిస్పిఎన్ వర్మ, కార్యనిర్వహకధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ ,జనరల్ సెక్రెటరీ గూడాల హరిబాబు చవాకుల నరేష్ పాల్గొన్నారు,

# వేగవంతంగా పిల్లల ఆధార్ సీడింగ్, బయోమెట్రిక్ అప్డేషన్ ప్రక్రియ





**– 5 ఏళ్ళులోపు వారికి నూరు శాతం ఆధార్ నమోదు : జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం ఆధారు మానిటరింగు కమిటీ సమావేశం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మండలాలు వారీగా ఆధార్ మానిటరింగ్ ప్రగతిని సమీక్షిస్తూ లక్ష్యాలు సాధించిన మండలాలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. లోటు కనిపించిన మండలాలపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 192 ఆధారు సెంటర్లు ఉన్నాయని, అన్ని మండలాల్లో ఆధారు సెంటర్లు, ఆధారు కిట్లు సమర్థవంతంగా పనిచేసేలా చూసి లక్ష్యాలను అధిగమి ంచాలన్నారు. 5 వరకు తప్పని సరిగా ఆధారు నమోదు చేయించాలని, 5–7 వయస్సు వారికి చేతి వ్రేలిముద్రలు తీసుకోవాలని, 15– 17 వయస్సు వారికి బయోమెట్రిక్ అప్డేట్ చేయించాలని అన్నారు. తల్లికి వందనం, తదితర పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్ర యాఫ్ ద్వారా పౌరులకు అందేసేవలుపై విస్తృత మైన ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. దివ్యాంగులకు, వృద్ధులకు స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి బయోమెట్రిక్ అప్డేట్ చేయించి సమస్యలు లేకుండా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు,ఆధారు రీజనల్ మేనేజరు ఏ.సత్యకళ,జెడ్పీసిఈవో యం.శ్రీహరి,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి డా.పి.జె.అమృతం, డిసి హెచ్ఎస్ డా.బి.పాల్ సతీష్ కుమార్, ఐసిడియస్ పిడి ఏ.శారద, యల్ డియం డి.నీలాద్రి, డియల్డివో ఏ. లక్ష్మీ, సంబంధిత అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## అతివల ఆరోగ్యానికి అభయమిచ్చిన కేంద్ర ప్రభుత్వం

**– మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు**



**మండవల్లి/కైకలూరు, మేజర్ న్యూస్,** ఇంటి పని, పిల్లల చదువులు, కుటుంబ పోషణ బాధ్యతల్లో పడి తమ ఆరోగ్యాన్ని మహిళలు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఎన్సీడీసీడీ–30 సర్వేలో మండలంలో ఎక్కువశాతం మంది మహిళలు రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ బారినపడినట్లు వెల్లడైంది. మహిళలు బాగుంటేనే కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటాయని, వారి ఆరోగ్యా నికి అభయం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిం చిందని తక్కెళ్ళపాడు వైద్యాధికారిణి సుమ తెలిపారు. స్వస్థ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాలతో మహిళలను ఆరోగ్యవంతుల్ని చేయా లని సంకల్పించిందన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు మండలం లో మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తొలి రోజు నియోజకవర్గానికి ఒకటి చొప్పున శిబిరాల్ని స్థానిక ఎమ్మె ల్యేలు, జిల్లాస్థాయి అధికారులు ప్రారంబించారన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి పండువృద్ధ మహిళల వరకు అందరికీ ఆరోగ్య పరీక్షలు ఈ శిబిరంలో నిర్వహించనున్నామన్నారు. పదహారు రోజులపాటు మండల వ్యాప్తంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన వారిని ఉన్నత వైద్యశాలలకు సిబ్బంది పర్యవేక్షణలో పంపిస్తారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేయనున్నారనీ వివరించారు. మండల వ్యాప్తంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న వైద్య శిబిరాల్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిహెచ్‌సి వైద్యురాలు సుమ కోరారు. బాలికలు, మహిళల ఆరోగ్య పరిరక్షణే స్వాస్ట్ నారీ,సశక్తి పరియాన్ అభియాన్ కార్యక్రమాల లక్ష్యం అన్నారు.

## తాసిల్దార్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** ఎలమంచిలి మండలం తాసిల్దార్ గ్రంధి పవన్ కు పుట్టినరోజు సందర్భంగా అగ్నికుల క్షత్రియులు శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పేస్సింగి ఏసుబాబు, కొండయ్య, మారియ తదితరులు పాల్గొన్నారు,

## సేవ పక్షోత్సవాల ఏర్పాట్లపై జీలుగుమిల్లిలో వర్క్ షాపు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవ పక్షోత్సవాల ఏర్పాట్లు పైన బిజెపి జిల్లా కార్య వర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్ నివాసం వద్ద వర్క్ షాప్ నిర్వహించారు. ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు చెప్పారు. వారం రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాన్ని ప్రతీ కార్యకర్త ఆయా గ్రామాల్లో నిర్వహించాలని సూచించారు. బిజెపి జిల్లా సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్ మాట్లాడుతూ సేవా వారోత్సవాలు విజయవంతం చేయడం కోసం సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ప్రస్తుత జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో నిర్మించే కార్యక్రమానికి మండలం నుండి కార్యవర్గ సభ్యులు కూడా పాల్గొంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కేఎల్ ప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు పి వి సుబ్బారెడ్డి,ఎన్ లక్ష్మణ్ , గుజ్జు ప్రసాద్, బి. శివరామకృష్ణ,కే .నెహ్రూ రెడ్డి, కోటిరెడ్డి. రేపాక.గోపాలరావు, కక్కిరాల.మురళి, సోదెం పోసే రావు, దార మధు, ఉకే సూర్య చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు కావాలి








**– స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలి**

**ఉంగుటూరు,మేజర్ న్యూస్:** రైతుల వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విధానాలు కావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కైకరంలోని తూర్పు వీధి ఎల్ఐసి కళ్యాణమండపంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉంగుటూరు మండలం మహాసభ ఆ సంఘం జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించారు. రైతాంగ సమస్యలు చర్చించి పలు తీర్మానాలు ఆమోదించారు.

ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.శ్రీనివాస్ మాట్లా డుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు వలన వ్యవసాయం సంక్షో భంలో ఉందని రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని తగ్గించుకునేందుకు యూరియా కొరత సృష్టించడం తగదన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి ఉత్పత్తి ఖర్చులు అదనంగా 50శాతం కలిపి అన్ని పంటలకు మద్దతు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సహాయ కార్యదర్శి కోన శ్రీనివాసరావు మాట్లాడుతూ క్వింటాల్ ధాన్యానికి రూ.3వేలకు పైగా మద్దతు ధర కల్పించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు, సిఐటియు మండల కన్వీనర్ చీర అప్పారావు మాట్లాడుతూ వ్యవసాయంలో కష్టపడుతున్న కవులు రైతులకు అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలని కోరారు.

– ఉంగుటూరు మండల నూతన కమిటీ –ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఉంగుటూరు మండల అధ్యక్షులుగా తమ్మినీడి శ్రీనివాసరావు, మండల కార్యదర్శిగా దాసరి సతీష్, మండల ఉపాధ్యక్షులుగా గుత్తికొండ వెంకటకృష్ణారావు, మండల సహాయ కార్యదర్శిగా వానపల్లి సత్యనారా యణ మరో ఏడుగురితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.

## భద్రతకు భరోసా పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ పథకాలు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** పోస్ట్ ఆఫీస్(తపాలా) సేవింగ్స్ పథకాలు లాభాలతో పాటు, భద్రతకు భరోసా ఉంటుందని జంగారెడ్డిగూడెం తపాలా శాఖ అసిస్టెంట్ సూపర్నెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ కె.శ్రీనివాస్ అన్నారు. బుట్టాయగూడెం సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలో బూసరాజు పల్లి, కొమ్ముగూడెం తదితర గ్రామాలలో శుక్రవారం ఏఎస్పీ ఆధ్వర్యంలో తపాలా శాఖ సిబ్బంది తపాలా శాఖ సేవింగ్స్ పథకాలపై ప్రజలకు శు క్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ తపాలా శాఖ పొదుపు పథకాల్లో సేవింగ్స్ ఖాతా, రికరింగ్ డిపాజిట్, గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, డోర్ స్టెప్ బ్యాంకింగ్ ( మీ ఇంటి వద్దనే తపాలా బ్యాంకింగ్ సేవలు), ఐపిపిబి అకౌంట్, తదితర తపాలా సేవలను గురించి వివరించారు. యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, ఏఈపిఎస్లు, పథకాల ద్వారా ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరణాత్మకంగా తెలియజేశారు . ప్రతి గ్రామంలోని పోస్ట్ ఆఫీస లలో ప్రజలకు అతి త్వరగా, అత్యుత్తమ సేవలు అందించే లక్ష్యంతో సిబ్బంది పని చేస్తున్నారని ఏఎస్పీ శ్రీనివాస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం సబ్ పోస్ట్ మాస్టర్ ఉమేష్, పోస్టుమాన్ రామకృష్ణ, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు ఎస్ఏఏ బాజీ, షేక్ రఫిక్, ప్రణయ్, ప్రవీణ్, ప్రసన్న, ప్రసాద్,హర్ష, ప్రియాంక, దివ్య, నవ్య మహంతి, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## టుబాకో బోర్డు ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు శిక్షణ




**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** పొగాకు వ్యవసాయ కుటుంబాలకు చెందిన 18-35 సంవత్సరాలు వయసు గల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పెంపొందించడానికి టుబాకో బోర్డు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ(ఏపీ ఎస్ఎస్ డిసి) భాగస్వామ్యంలో జంగారెడ్డిగూడెం టుబాకో బోర్డు ప్రాంగణంలో శుక్రవారం ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమం జరిగింది. ప్రతి బ్యాచ్‌లో కనీసం 30 మంది పాల్గొంటారు.

ఈ బ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జి ఎల్ కే ప్రసాద్,ఆక్షన్ సూపరింటెండెంట్ లు బి. శ్రీహరి, సురేంద్ర, ఏపీ ఎస్ఎస్‌డిసి శిక్షకులు, పొగాకు రైతులు పాల్గొన్నారు.

## నవభారత్ పరిశ్రమను సందర్శించిన తపస్ విద్యార్థులు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెంలోని తపస్ హై స్కూల్ విద్యార్థులకు విద్యారంగం తో పాటు పరిశ్రమలపై కూడా సమగ్ర అవగాహన కల్పించాలని దృఢ సంకల్పంతో ఈ విద్యా సంస్థ ప్రతిరోజు కొత్త అవకాశాలను అందించేందుకు కృషి చేస్తుంది. ఈ నేపథ్యంలో గత రెండు రోజులుగా 18,19 తేదీలలో తపస్ హై స్కూల్ నుండి 200 మంది విద్యార్థులు, అధ్యాపక బృందం కలిసి జంగారెడ్డిగూడెం సమీపంలో ఉన్న ప్రముఖ పామ్ ఆయిల్ పరిశ్రమ నవభారత్ లిమిటెడ్ ను సందర్శించారు. ఈ పరిశ్రమ సందర్శన విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించింది. విద్యార్థులకు పరిశ్రమలో జరిగే పూర్తి ఉత్పత్తి ప్రాసెస్ గురించి సేఫ్టీ ఇంచార్జి రాజు విపులంగా వివరించారు. పరిశ్రమలోని వివిధ విభాగాలు, ఉత్పత్తుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ పరిశ్రమ సందర్శన కార్యక్రమం తపస్ చైర్మన్ దాకారపు కృష్ణ ఆలోచనలతో హై స్కూల్ ప్రిన్సిపాల్ బిసత్యనారాయణ, డైరెక్టర్ బుద్దాల సురేష్ మార్గదర్శకత్వంలో విజయ వంతంగా పూర్తి చేయించారు. ఈ అరుదైన అవకాశాన్ని కల్పించిన నవభారత్ లిమిటెడ్ మేనేజ్మెంట్ కు,ఫైనాన్స్ మేనేజర్ గంగాధర్‌లకు తపస్ హైస్కూల్ యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## వికసిత్ భారత్ పై విద్యార్థులకు అవగాహన



**కైకలూరు, మేజర్ న్యూస్,** స్థానిక వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ అడ్వాన్స్ మెంట్ టూరిజం, కల్చరల్ డిపార్ట్మెంట్ కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం సేవ పర్స్ 2025లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ వై శ్రీలత చేతులు మీదుగా బ్రోచర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికాసిత్ భారత్ 2047లక్ష్యాన్ని సాధించడానికి వీలుగా విద్యార్థులకు అవగాహన పెంపొందించడానికి వివిధ పోటీలు నిర్వహించటం జరుగుతుందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం హరి ప్రసాద్ తెలిపారు. వాటిల్లో ముఖ్యంగా కదా కథను చిత్రలేఖనంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించబడతాయి అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేయబడతాయి అన్నారు. ఈ కార్యక్రమాలు ఈనెల 23వ తేదీ వరకు నిర్వహిం చబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి వేదాంతం, వీర్రాజు, అడపా కేథరి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంజలి దివ్యాంగుల కేంద్రంలో బిజెపి నేతలచే భోజనం వితరణ



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి 75వ జన్మదినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం భారతీయ జనతా పార్టీ, పాలకొల్లు పట్టణ శాఖ ,యువ మోర్చా ఆధ్వర్యంలో పెనుమదం రోడ్డులో ఉన్న అంజలి మానసిక దివ్యాంగుల కేంద్రము నందు బాల బాలికలకు భోజన వితరణ కార్యక్రమం జరిగింది.పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్,ఉన్నమట్ల కబర్ది, జక్కంపూడి కుమార్,బిజేవైఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గవర పవన్, చెరుకూరి శ్రీనివాసరావు,బైలా శ్రీధర్,బోడ కనకరాజు, వేరుకొండ దుర్గాప్రసాద్,ఇనుకొండ శేషాద్రి, పసుపులేటి నందబాబు,వెంపటాపు సతీష్, పాతపాటి గోపాల కృష్ణంరాజు, కోరాడ సూరిబాబు, తెలనాకుల కిషోర్ గుప్తా, మీసాల చక్రి, రౌతు సాయికుమార్, డి.నవీన్, ఎం. చిన్న, జవ్వాది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలి

**– వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు పొత్తూరి**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అర్థకట్ల సచివాలయం వద్ద ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జీవన ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు ,పొత్తూరి కుమారస్వామి రాజు కార్యక్రమమును ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం అంతగా ఉంటే ఆ కుటుంబం అంతా బలంగా ఉంటుందని అందుకు ప్రతి మహిళ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఇటువంటి వైద్య శిబిరాలను వినియోగించు కోవాలని తెలిపారు ఈ శిబిరమునందు 120 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. జిల్లా డిపిఎమ్ఓ సిహెచ్ ధనలక్ష్మి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నవ్య జీవన్. గ్రామ నాయకులు వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు పొత్తూరి కుమారస్వామి రాజు. ఎంపీటీసీ చింతపల్లి సాయిబాబా. మాజీ సర్పంచ్ చింతపల్లి లక్ష్మీ కుమారి. చింతపల్లి శ్రీనివాస్. కడియం లక్ష్మీపతి. సెక్రెటరీ. షేక్ ఓవైసీ ఆలీ. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి ఎలిజిబెత్. సూపర్వైజర్ జి ఉదయ్ చందర్. బి లక్ష్మీనారాయణ. సచివాలయం సిబ్బంది. ఎంఎల్‌హెచ్‌పిలు. ఏఎన్ఎంలు. అంగన్వాడీ కార్యకర్తలు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# అన్న క్యాంటీన్లో ఆహారం పూర్తి నాణ్యతతో ఉండాలి





– పరిశుభ్రత లోపించినా,అమర్యాదగా ప్రవర్తించినా చర్యలు

ఏలూరు,మేజర్ న్యూస్ : అన్న కేంటీన్లలో ఆహారం పూర్తి నాణ్యతతో ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక నరసింహారావు పేటలోని ఇన్డోర్ స్టేడియం పక్కన గల అన్న కేంటీన్ ను గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆహార నాణ్యత, క్యాంటీన్లో అందిస్తున్న భోజనం పట్ల ప్రజల సంతృప్తిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు తక్కువ ధరకే నాణ్యమైన ఆహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం అన్న కేంటీన్లను ఏర్పాటు చేసిందని, ప్రజల ఆకాంక్షల మేరకు కేంటీన్లలో ఆహార పదార్థాలు రుచి, నాణ్యత ఉండేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. తానూ తరచూ అన్న కేంటీన్లను ఆకస్మిక తనిఖీ చేస్తానని ఎక్కడైనా ఆహార పదార్దాలలో నాణ్యత, పరిశుభ్రత లోపించినట్లు తన తనిఖీలో గుర్తిస్తే వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. అన్న కేంటీన్ లో భోజనం చేస్తున్న ప్రజలను భోజన నాణ్యత, సిబ్బంది ప్రవర్తన, కేంటీన్ పరిసరాలలో పరిశుభ్రత, భోజనం వడ్డించే పాత్రల పరిశుభ్రతను అడిగి తెలుసుకున్నారు.

అన్న కేంటీన్లో భోజనానికి వచ్చిన ప్రజలు ఆహారం రుచితో పాటు వేడిగా వడ్డిస్తున్నారని,సిబ్బంది తమతో మర్యాదగానే ప్రవర్తిస్తున్నారని కలెక్టర్కు తెలిపారు.కేంటీన్ పరిసరాలలో శుభ్రతను నిర్వహిస్తున్నార న్నారని కలెక్టర్ కు తెలియజేసారు. అన్నా క్యాంటీన్లకు వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా భోజనం అందించాలని,అల్పాహారం,భోజనం నిమిత్తం అన్నా కేంటీన్లకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవ లందించడం తోపాటు,వారి పట్ల గౌరవంగా ప్రవర్తించాలని కేంటీన్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఏలూరు నగరపాలక సంస్థ సిబ్బంది ప్రభృతులు పాల్గొన్నారు.

# నేడు పేరుపాలెం బీచ్లో క్లీనింగ్ క్యాంపెయిన్

భీమవరం,మేజర్ న్యూస్: జాతీయ తీరప్రాంత మిషన్ పథకం క్రింద కేంద్ర పర్యావరణ, అటవీ అండ్ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని తీరప్రాంత రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాలతో సన్నిహిత సహకారంతో ఈ నెల 20న అంతర్జాతీయ తీరప్రాంత శుభ్రపరిచే దినోత్సవం నిర్వహించాలని ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిలో భాగంగా తీరప్రాంత శుభ్రపరిచే దినోత్సవాన్ని నిర్వహించడానికి పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ని గుర్తించడం జరిగిందని, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 20వ తేదీ శనివారం ఉదయం పేరుపాలెం బీచ్ ను శుభ్రపరచడం, తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బీచ్ క్యాంపెయిన్ నిర్వహణకు జిల్లా నోడల్ ఆఫీసర్గా



భీమవరం డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ వై.దోసిరెడ్డిని నామినేట్ చేయడం జరిగిందని తెలిపారు. బీచ్ క్లీనింగ్ యాక్టివిటీకి జిల్లా,డివిజనల్, మండల స్థాయి అధికారులకు ప్రత్యేక విధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. బీచ్ క్లీనింగ్ ద్వారా భూ ఆధారిత వ్యర్థాల నుండి బీచ్ కాలుష్యాన్ని తగ్గించడం బహుళ పర్యావరణ వ్యవస్థ సేవలు ,మెరుగైన ఆర్థిక ప్రయోజనాలతో ఆరోగ్యకరమైన బీచ్ను అందించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల, ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక కమిటీలు, లోకల్ బాడీస్, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# విద్యార్థినిలకు ఎస్బిఐ చే ఐదు సైకిళ్లు బహుకరణ

ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్: స్థానిక ప్రజాపరిషత్ స్కూలు నందు దూర ప్రాంతాల నుండి వచ్చి విద్యను అభ్యసించే విద్యార్థినిలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు రీజనల్ మేనేజర్ పక్కాల కాళిదాసు వెలమల మనోజ్,లంక శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో చప్పిడి లక్ష్మి,చప్పిడి మంగమ్మ, మిద్దె ఝాన్సీ లక్ష్మి, బోడ ప్రత్యూషలకు సైకిళ్ళు ను అందజేశారు. ఈ క్రమంలో పాఠశాల సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు 72వ పుట్టినరోజు వేడుకలు



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : పెనుమంట్ర మండలం మార్టేరు కూడలిలో రాష్ట్ర మాజీ మంత్రి, పి.ఏ.సి. సభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు జన్మదిన జయంతి సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో స్థానిక ప్రజలు, నాయకులు, సేవా సంస్థలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సేవాతత్వరుడు శ్రీ రంగనాథ రాజు పేదలకు ఇల్లు నిర్మించుకునే అవకాశం కల్పించేందుకు అవసరమైన సిమెంట్, ఇసుక, ఐరన్ వంటి నిర్మాణ సామగ్రిని స్వయంగా సమకూర్చారు. ఇది ఆయన సేవా దృక్పథానికి నిదర్శనం అని పేర్కొన్నారు.అన్ని కులాలకు కమిటీలు ఏర్పాటు చేసి సమానత్వాన్ని ప్రోత్సహించిన ఆయన ప్రయత్నాలను గుర్తు చేశారు. గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చికిత్స పొందే అభాగ్యులైన రోగులకు “మధురన్నం' పేరిట భోజన వసతి కల్పించడం ద్వారా పేదవారికి రెండు పూట్ల కడుపునింపినమహానుభావుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్టేరు గ్రామ సర్పంచ్ మట్టా కుమారి, ఉప సర్పంచ్ కర్రి వేణు బాబు,వైసిపి టౌన్ అధ్యక్షులు కొవ్వూరి బ్రహ్మేశ్వర్ రెడ్డి, జడ్పిటిసిలు గుంటూరు పెద్దిరాజు, కర్రి గౌరీ సుభాషిని,ఎంపీపీ వెంకట నారాయణ రెడ్డి(వాసు రెడ్డి) సబ్బిత సుమంగళి, పోతినీడి వెంకటేశ్వర రావు, (పెద్ద) నాలుగు మండలాల వైసిపి అధ్యక్షులు గూడూరు దేవేం ద్రుడు, పిల్లి నాగన్న జక్కం శెట్టి చంటి, నల్లిమిల్లి బాపిరెడ్డి, సర్పంచుల ఛాంబర్స్ అధ్యక్షులు సుంకర సీతారాం.గుబ్బల ఉషారాణి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్,డైరెక్టర్,పోతుముడి రామచంద్రరావు నియోజవర్గ సర్పంచులు అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా వడలి - పెనుగొండ ఆర్అండ్బి రహదారి



పెనుగొండ, మేజర్ న్యూస్: వాహనదారులకు, ప్రయాణికులకు వడలి గ్రామం నుండి పెనుగొండ వరకు విస్తరించిన ఆర్ అండ్ బి రహదారి గోతులతో నిండి ఉండటం వల్ల వర్షం వస్తే వాహనదారులు ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతుందని వెంటనే రహదారిని మరమ్మతులు చేసి రక్షించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల వర్షంనీరు నిండిన గోతులలో పడి పలువురు వాహనదార్లు కాళ్లు చేతులు విరగ్గొట్టుకున్నారని సిపిఎం పార్టీ పెనుగొండ మండల కార్యదర్శి ఎస్కె పాదుషా అన్నారు. అధికారులు నిర్లక్ష్యం వలన పెద్ద పెద్ద గోతులు, చిన్న గోతులలో పడిన ఆటో, మోటార్ సైకిళ్ల రోడ్డు ప్రక్కన మార్జిన్లో దిగబడి పలువురు నష్టపోయారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు తక్షణం ఆర్ అండ్ బి రహదారిని సర్వే చేసి గోతులు పూడ్చి రోడ్డు నిర్మాణం చేయాలని, ప్రయాణికుల, వాహనదారుల ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వడలి గ్రామ కార్యదర్శి ఆవుల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్ వెంకటేశ్వరరావు, పలువురు వాహనదారులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఆది కర్మయోగి అభియన్ కీలకం



బుట్టాయిగూడెం: మేజర్ న్యూస్: ఆది కర్మయోగి అభియన్ పథకం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎంతో కీలకమైనదని ఐటిడీఏ పీవో రాములు నాయక్ తెలిపారు. మండలంలోని కోట రామచంద్రపురం ఐటిడిఏ వద్ద ఆది కర్మయోగి అభియాన్ పథకంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ రాములు నాయక్ మాట్లాడుతూ గ్రామస్థాయి సామాజిక భాగస్వామ్యం సామర్థ్య వృద్ధి వంటి వివిధ అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రాజెక్ట్ ఆఫీసర్ రిషిద్ చతుర్వేది, సీనియర్ కన్సల్టెంట్ స్వాతి బాత్రాలు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో చేపడుతున్న పథకాలు సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలని తెలియజేశారు. ఈ సమావేశంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ టీచర్ అవార్డు పొందిన శ్రీ లక్ష్మీ హయగ్రీవా చార్యులకు సత్కారం



పెనుమంట్ర, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ సేవా కాలంలో విద్యార్థులను తీర్చి దిద్దడంలో ప్రజ్ఞ ఆచార్యులు మాస్టారి స్వంతం అనిపాలమూరు సొసైటీ అధ్యక్షులు కండిబోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలం లోని పాలమూరు మండల పరిషత్ మోడల్ స్కూల్ ప్రాంగణంలో స్థానిక పాఠశాల నుండి 2025 జిల్లా బెస్ట్ టీచర్ అవార్డు పొందిన వాడపల్లి శ్రీ లక్ష్మీ హయగ్రీవా చార్యులు అభినందన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

సభకు పాఠశాల హెచ్.ఎం. యర్రంశెట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. గ్రామ సర్పంచ్ కాకర రాజేశ్వరరావు, హై స్కూల్ హెచ్ ఎం సరస్వతి, ఎ. పీ.టి.ఎఫ్. గౌరవ అధ్యక్షులు పాలా ప్రసాద్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే.ఎన్.వి. శ్రీనివాస్,, హెచ్.వి. సుబ్బరాజు, హరి రాజా, మండల టిడిపి క్లస్టర్ కన్వీనర్ చింతపల్లి రామకృష్ణ,చింతపల్లి సత్యనారాయణ,ఉపాధ్యాయులు నీలం రామమోహన్ల,వెంకటేశ్వర రావు, ఎస్టి టి యు మూర్తి తదితరులు తరులు ప్రసంగించారు.పాఠశాల, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఆచార్యులుదంపతులను ఘనంగా సత్కరించారు. విశ్రాంత హెచ్ ఎం, ప్రముఖ రచయిత యన్ కే నాగేశ్వరరావు సభ ను నిర్వహించారు.

# దగ్గులూరులో మెడికల్ కళాశాల ఎదుట వైసిపి నేతల నిరసన



**పాలకొల్లు ,మేజర్ న్యూస్ :** మండలం దగ్గులూరు గ్రామంలో వైసీపీ నాయకులు నిరసన, వైసిపి ప్రభుత్వ హయాంలో తలపెట్టిన 470 కోట్ల రూపాయలతో ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ చేయడం కూటమి ప్రభుత్వానికి తగదని ఆందోళన చేపట్టారు, వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలకు అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్మాణాలకు తలపెట్టారని, రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేల కోట్ల రూపాయలు మంజూరు చేశారని, 17 నిర్మాణ దశలో ఉండగా ఐదు కళాశాల పూర్తయ్యాయని ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు అన్నారు.

ఈ కార్యక్రమానికి నియోజకవర్గస్థాయిలో విద్యార్థులు, వైఎస్ ఆర్సిపి పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు, వైసిపి మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి కర్రి జయ సరిత, జడ్పిటిసి నడపన గోవిందరాజులు నాయుడు, జోగాడ ఉమామహేశ్వరరావు, కుమార దత్తాత్రేయ వర్మ, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్రలో మాక్ యువజన అసెంబ్లీ



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని సీతారామపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బేసిక్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగం సహకారంతో యూత్ అసెంబ్లీ 2025 ను శుక్రవారం నిర్వహించారు.ఎంకరేజింగ్ యూత్ లీడ్ అండ్ ఇన్స్పైర్ అనే అంశంపై నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడమే కాకుండా, సమాజానికి దోహదపడే విధంగా తమ ఆలోచనలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రూ.5వేలు విలువైన బహుమతులు ప్రకటించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో నాయకత్వం, సేవాస్ఫూర్తి, సమాజాభివృద్ధి పట్ల బాధ్యత అనే విలువలు మరింతగా పెంపొందించడమే లక్ష్యంగా ఎన్ ఎస్ ఎస్ ముందుకు సాగుతోంది. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు టి.వి.వి.ప్రసాద్ (బాబు) మాక్ గవర్నర్ గా, పి.వెంకటేశ్వర రావు (పి.వి.ఆర్) మాక్ స్పీకర్గా విధులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.వి.సత్యనారాయణ, కోశాధికారి వెంకటేశ్వర స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ గోపీచంద్,ఎస్అండ్ హెచ్ విభాగాధిపతి డాక్టర్ వి.స్వామినాథం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ విస్సా మాణిక్యాలరావు, ఎమ్.వి.కృష్ణ మోహన్, వివిధ విభాగాధిపతులు ,టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ ,జాతీయ సేవ పథకం వాలంటీర్స్, కళాశాల మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

**- ఎంపిపి ముసునూరి వెంకటలక్ష్మి**



**లింగపాలెం,మేజర్ న్యూస్:** లింగపాలెం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం మండల పరిషత్ అధ్యక్షురాలు ముసునూరి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని 22 గ్రామపంచాయతీలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని,నీరు ఎక్కడ నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు.

అనంతరం ఆయా శాఖల అధికారులు వారి శాఖల పురోగతి నివేదికలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ మట్ట సురేష్ కుమార్,ఎంపీటీసీలు ఎంపీడీవో కే వాణి,డిప్యూటీ ఎంపీడీవో ఏ సుందరి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పి శ్రీనివాసరావు , పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు భవిష్యత్తుకు బంగారు బాట

**- డిఎస్సికి ఎంపికైన ఆరుగురు ఉపాధ్యాయులు వెల్లడి**



**ఉండి,మేజర్ న్యూస్ :** కష్టపడి చదివి సంపాదించిన జ్ఞానాన్ని ప్రైవేట్ సంస్థలు పరం కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు అందించి తమ వంతు కృషి చేస్తామని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకి పునాది వేస్తామని ఇటీవల డీఎస్సీలో ఎంపికైన ఆరుగురు ఉపాధ్యాయులు అన్నారు. ఉండి నీటి సంఘం వైస్ చైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు నివాసం వద్ద మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు, నీటి సంఘం వైస్ చైర్మన్ మంతెన సాయిలచ్చిరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన అభినందన సభలో ఉపాధ్యాయులు మజ్జి జ్ఞానేశ్వరి, సారిక త్రివేణి, మంద్రు నిస్సి జోస్సీ, అనిత భారతి శ్రీలేఖ, సేవాలా నరేంద్ర, శంకర్రావు జహర లకు సాలువా కప్పి సన్మానం చేసి స్వీట్ బాక్స్ తో పాటు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాన్ని ఆరుగురికి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు కరిమెరక నాగరాజు సాయి లచ్చిరాజు, ముదునూరి కృష్ణంరాజు కందుల రాధా బలరాం, కాగిత మహంకాళి, కాగిత బుజ్జి మాట్లాడుతూ ఉండి గ్రామంలో ఆరుగురు ఉపాధ్యాయులుగా ఎన్నిక కావడం అభినందనీయమని వారన్నారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 2025 డిఎస్సి ఫలితాలలో ఐదు లక్షల 37000 మంది పరీక్షలు రాయిగా అందులో 15 వేల 957 మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందని వారు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ పై మొదటి సంతకం చేస్తానని హామీ ఇచ్చి అమలు చేశారని అందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు కర్రి విజయలక్ష్మి, ఎంపీటీసీ కునుకు రమాదేవి,పెద్దింటి నాగలక్ష్మి,గురుగుబిల్లి వెంకట సత్యనారాయణ,ఏం సి వైస్ జనసేన మండల పార్టీ అధ్యక్షులు యడవల్లి వెంకటేశ్వరరావు, కరిమెరక శ్రీనివాసరావు,కాగిత బుజ్జి, మజ్జి కృష్ణ ప్రసాద్,కరిమెరక సత్తిపండు, బండారు సుబ్బారావు, తక్కిళ్ళ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి నేతలచే రోగులకు పండ్లు పంపిణీ



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన బిజెపి శ్రేణులు. బిజెపి సేవా పక్షోత్సవాలలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రోగుల కు పండ్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట భీమా శంకరరావు (తాతాజీ) పాల్గొన్నారు. రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి, నర్సాపురం మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోట రాంబాబు, రాష్ట్ర ఎస్టి మోర్చా నాయకులు సింగం జగపతి రామయ్య, రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు అయినం బాలకృష్ణ, రామగాని సత్యనారాయణ సీనియర్ నాయకులు ముప్పిడి సురేష్ రెడ్డి, పట్టణ జనరల్ సెక్రెటరీ గరగా ప్రసాద్, మారిసెట్టి నరసింహమూర్తి,ఆరాధ్యల అంజి, కత్తి మొక్కల గణేష్, కంచర్ల రాజా, కొండపల్లి నగేష్, భీమవరపు వెంకటేశ్వరరావు, పచ్చ గోపాలకృష్ణ, సన్నిధి లక్ష్మీ దుర్గ, కసిరెడ్డి నాగ దుర్గ, లచ్చిరెడ్డి సత్యనారాయణ,కర్రి విజయ కుమారి పిన్నిటి రామకృష్ణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొగాకు సాగులో మేలు రకపు వంగడాలపై అవగాహన




**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** జాతీయ వాణిజ్య పంటల పరిశోధనా కేంద్రం - జీలుగుమిల్లిలో " షెడ్యూల్ కులాల ఉప ప్రణాళిక"లో భాగముగా "వర్జీనియా పొగాకులో మేలు రకపు వంగడాలు, వాటి సాగు విధానం పై రైతులకు అవగాహన కార్యక్రమంను ఐకార్ - నిర్క డైరెక్టర్ డా.మాగంటి శేషు మాధవ్ ఆదేశాల మేరకు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు పరిశోధన కేంద్రం హెడ్ డాక్టర్ వైవి సుబ్బయ్య మాట్లాడుతూ పరిశోధనలలో ఉత్తర ప్రాంత తేలిక నేలలలో సాగు అనువైన అధిక దిగుబడి నిచ్చే మేలురకపు ఎఫ్సిజే - 11(నవీన) సాగులో అధిక దిగుబడికి, ఉత్తమ నాణ్యతకు పాటించవలసిన ఉత్తమ యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో అర్హులైన 100 మంది షెడ్యూల్ కులాల పొగాకు రైతులకు ఎఫ్సి జె బి11 పొగాకు విత్తనాలను,ప్రోట్రేలను ఉచితముగా అందజేశారు.ఈ కార్యక్రమంలో టి.రమేష్,ఎ.ప్రభు, జి.శ్రీనివాసరావు,జిఎస్ఎం అన్నపూర్ణ, బి.దుర్గారావు,టి. శ్రీనివాస రావు, ఈ.వీరభద్ర అధిక సంఖ్యలో పొగాకు రైతులు పాల్గొన్నారు.

## పారిజాత గిరిలో ఘనంగా ముగిసిన పవిత్రోత్సవాలు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** గోకుల తిరుమల పారిజాత గిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న పవిత్రోత్సవాలు శుక్రవారం పూర్ణాహుతి,కుంభ ప్రోక్షణ ,పవిత్ర అవరోహణ, శాంతి కళ్యాణముతో ఘనంగా ముగిశాయని కార్య నిర్వహణ అధికారి కలగర శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డి రంగ ప్రసాదరావు, దండు ధనరాజు, వాసవి సాయి నగేష్ ,ఫణి కుమార్ ,ధారా రవీంద్ర, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వైదిక కార్యక్రమాలను ఆలయ అర్చకులు నల్లూరు రవి కుమారాచార్యులు,ఋషికేష్, కుమారాచార్యులు రాఘవా చార్యులు నిర్వహించారు.